భూ సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), ఏప్రిల్ 30 : రైతుల భూములకు సంబంధించి ఎలాంటి సమస్య లైనా సులభంగా పరిష్కరించేందుకే 'భూ భారతి' చట్టాన్ని రూపొందించినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నచింతకుంట మండలం కురుమూర్తిస్వామి ఆలయ సమీపంలోని మైదానంలో చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాలకు చెందిన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలి

- మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు

వీసీకి హాజరైన కలెక్టర్ విజయేందిరబోయి, జిల్లా అధికారులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 30: ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీవో నర్సింహులు, డీసీవో శంకరాచారి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు రవినాయక్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్దఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలన్నారు. తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధికారులు టైటస్‌పాల్, బాలామణి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

పాలమూరు, ఏప్రిల్ 30 : జిల్లా కేంద్రంలోని బండ్ల గేటులోని రుక్మిణీపాండురంగస్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన, నాభిశిల ప్రతిష్ఠాపన సందర్భంగా గణపతి పూజ, హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న ఉన్నారు.

బాల్యవివాహాలను బాధ్యతగా అరికట్టాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఏప్రిల్ 30 : బాల్య వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మక్తల్ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చైతన్య కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. లీగల్ అడ్వకేట్ కవిత మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లకు పెళ్లిళ్లు చేయడం వల్ల బాల్యాన్ని కోల్పోయి శారీరకంగా, మానసికంగా హింసకు గురవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో సరోజినీ, చైల్డ్‌లైన్ ప్రతినిధులు విద్యారాణి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డుకున్న అధికారులు..

మక్తల్ మండలం దాసరపల్లి సమీపంలోని శివాలయంలో బుధవారం తెల్లవారుజామున బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారం మేరకు చైల్డ్ హెల్ప్‌లైన్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీస్ అధికారులు వివాహాన్ని అడ్డుకున్నారు. అమ్మాయి, అబ్బాయి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జైలు ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ విజయకుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ విద్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమ్మక్క, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలి

భూత్పూర్‌లో బసవేశ్వరుడికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 30 : మహాత్మా బసవేశ్వరుడి ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్‌లో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వరుడి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో సామాజిక రుగ్మతలు, కులం, మతం ఇలా ఎన్నో అంశాలపై పోరాడిన మహా నుభావుడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచు సత్తూర్ నారాయణగౌడ్, వీరశైవ సమాజం మండలాధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాజశేఖర్, ప్రభులింగం, రవిశంకర్, రవి, వీరేశం, శివరాజు, సురేశ్, వివిధ పార్టీల నాయకులు మురళీధర్ గౌడ్, సత్యయ్యగౌడ్, రాములు, గోవర్ధన్‌గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, ఏప్రిల్ 30 : పట్టణంలోని సరాఫ్ బజార్‌లో గల బసవేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో బసవేశ్వర స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త బుస్సయ్యస్వామి, మంజునాథస్వామి, భక్తులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త బసవేశ్వరుడు..

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30 : సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం బసవేశ్వరుడి జయంతిని పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, ఏడీఏ జాన్‌సుధాకర్, నాయకులు జగదీశ్, రఘుబాబు, సుమిత్, సురేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

గండీడ్‌లో..

గండీడ్, ఏప్రిల్ 30 : మండలంలోని వెన్నాచేడ్‌లో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు శివమల్లప్ప, చిన్నయ్య, రాజేశ్వర్, ఆశన్న, నాగరాజు, పులీందర్‌రెడ్డి, రామలింగం, ప్రభులింగం, బస్వరాజ్, వజ్రపతి పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఏప్రిల్ 30 : జడ్చర్లలో బసవేశ్వర జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో గణేశ్ మందిరం వద్ద, తాసీల్దార్ కార్యాలయంలో ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్, లింగాయత్ టౌన్ అధ్యక్షుడు, కిరణ్‌కుమార్, బాద్మీరవిశంకర్, శశాంక్, రజనీకాంత్, కార్తీక్, అమర్‌నాథ్, సురేశ్, బాబన్న, ధ్రువ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

కౌకుంట్ల, చిన్నచింతకుంటలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 30 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో విశ్వలింగాయత్ పరిషత్ ఆధ్వర్యంలో అభ్యుదయవాది బసవేశ్వర మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు.

కృష్ణలో..

కృష్ణ, ఏప్రిల్ 30 : బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం వీరశైవ సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్ ఆధ్వర్యంలో హిందుపూర్‌లో పూజలు చేశారు.

దామరగిద్దలో మండలంలో..

దామరగిద్ద, ఏప్రిల్ 30 : మండంల కేంద్రంతోపాటు కానుకుర్తి, క్యాతన్‌పల్లి గ్రామాల్లో బసవజయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బసంతోజ్, గుండప్ప, శరణప్ప, పీఏసీసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, బాల్‌రెడ్డి, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఏప్రిల్ 30 : బసవేశ్వరుడి జయంతి బుధవారం మండల కాంప్లెక్స్‌లో వీరశైవలింగాయత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

పదిలో 91.91శాతం ఉత్తీర్ణత

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 30 : ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం వెల్లడయ్యాయి. జిల్లావ్యాప్తంగా 12,737 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 11,706 మంది ఉత్తీర్ణులయ్యారు. 91.91శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణత శాతం కొంత మెరుగుపడింది. 2024లో 89.47 ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.91శాతం నమోదైంది. ఈ లెక్కన ఉత్తీర్ణత 2.44శాతం పెరిగింది. గతేడాది మొత్తం 12,673 మంది పరీక్షకు హాజరు కాగా, 11,338 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది 12,737 మందికి గానూ 11,706 మంది ఉత్తీర్ణత సాధించారు. పది ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రస్థాయిలో 25వ స్థానంలో నిలిచింది. నాగర్‌కర్నూల్ జిల్లా 96.83 ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలువగా, నారాయణపేట 95.18శాతంతో 19వ స్థానం, జోగులాంబ-గద్వాల జిల్లా 91.74శాతంతో 26 స్థానంలో ఉండగా.. 89.21శాతం ఉత్తీర్ణతతో వనపర్తి జిల్లా 29వ స్థానంలో నిలిచింది.

జూన్ 3నుంచి సప్లిమెంటరీ పరీక్షలు..

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ప్రతి రోజూ ఉదయం 9:30నుంచి 12:30 గంటల వరకు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి.

రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అవకాశం..

2025 పది పరీక్షల ఫలితాల మార్కుల రీకౌంటింగ్‌కు రూ. 500లు, రీ వెరిఫికేషన్‌కు రూ.వెయ్యి ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని డీఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఉంటుందని పేర్కొన్నారు.

నారాయణపేటలో 95.18శాతం ఉత్తీర్ణత..

నారాయణపేట, ఏప్రిల్ 30 : నారాయణపేట జిల్లాలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 7,618 మందికి గానూ 7,251మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. 3,572 మంది బాలురలో 3,344 మంది, 4,046 మంది బాలికల్లో 3,907 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 95.18శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 30 : కౌకుంట్లకు చెందిన నర్సింహులు ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాడు. పేదరికంలో ఉండడంతో ఇంటి నిర్మాణానికి డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు చందుగౌడ్ 40బస్తాల సిమెంట్ బుధవారం వితరణ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్‌అబ్దుల్ జహంగీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

చిన్నరేవల్లిలో చోరీ

బాలానగర్ (రాజాపూల్), ఏప్రిల్ 30 : రాజాపూల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నరేవల్లిలో మంగళవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై శివానందం తెలిపారు. గ్రామానికి చెందిన నాగేశ్వర్ కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి బాలానగర్‌కు వెళ్లారు. బుధవారం ఉదయం నాగేశ్వర్ ఇంటి తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన చుట్టుపక్కల వాళ్లు సమాచారం అందించారు. ఇంటికి వచ్చి చూడగా, బీరువాలో దాచుకున్న 20 తులాల వెండి, 12గ్రాముల బంగారు నగలు, కొంత నగదు గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు నాగేశ్వర్ గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేటి నుంచి చిన్నపిల్లల వైద్యశిబిరం

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30 : లయన్స్ క్లబ్, నిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 3రోజులపాటు చిన్నపిల్లల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ సభ్యుడు హరినారాయణ భట్టడ్ అన్నారు. బుధవారం వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నిత్య హాస్పిటల్‌లో మే 1,2,3 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణురాలు సునిది ఆధ్వర్యంలో వైద్యం అందించి మందులు పంపిణీ చేస్తారన్నారు.

PUBLIC NOTICE

The General public is here by informing that Smt. Vushanolla Sathyamma W/o Vushanna @ Vushanolla Vushanna R/o Madanapally Village, Makhthal Mandal, Narayanpet Dist., approached my client i.e., Indusland Bank Ltd., Mahabubnagar Branch with a request to advance Housing loan by mortgaging the property described below, Description and location of the property. All that the part and parcel of the H.No. 6-39 (old), 6-39/A(New) with Assessment No.25, Ext 232.40 Sq Yards situated at Madanapally Village, Makhthal Mandal, Narayanpet Dist., The applicant has paid house tax upto 2024-25 to the GP Madanapally Village. Boundaries: East: GP Road, West: House of Chinna Hanmanthu, North: House of G. Laxman, South: GP Road. That on behalf of my client I here by caution the general public, if any person/Institution is having any objections, claims, interest for the above said property, intended person may contact the under signed with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes etc, With in 5 days from the date of this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claim or objections in respect of above said property and there after no claims or objections will be entertained.

LAKSHMI KANTH RAO, Advocate
Mahabubnagar. Cell: 9963496602

లిటిల్ స్కాలర్స్ విజయఢంకా

విద్యార్థులను అభినందిస్తున్న లిటిల్ స్కాలర్స్ పాఠశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు ఫలితాలు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ జలజం అరుంధతి రాయ్ అన్నారు. బుధవారం ఎస్సెస్సీ ఫలితాల్లో లిటిల్ స్కాలర్స్ మార్కులు, గ్రేడ్‌లలో లిటిల్ స్కాలర్స్ ఉత్తమ ఫలితాలు పొందారని తెలిపారు. సురేంద్ర చక్రవర్తి 580 మార్కులు సాధించగా, బిందు ప్రియ 577, భవనకృతి 576, సి.ఆభినయ 561, ఐమాన్ హిబాతుల్లా 554 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫలితాల్లో 'న్యూరిషి' విజయభేరి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో న్యూరిషి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. బుధవారం పదో తరగతి ఫలితాలను పాఠశాల చైర్మన్ చంద్రకళ, వెంకటయ్య వెల్లడించారు. పాఠశాలకు చెందిన ముజఫ్ అలీఖాన్ 600ల మార్కులకు 583 సాధించి సంచలనం సృష్టించగా, జి.హరికృష్ణ 582 మార్కులు సాధించి 2వ స్థానంలో నిలిచాడన్నారు. వీరితోపాటు చందన 578మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చంద్రకళ, వెంకటయ్య, డైరెక్టర్లు శిరీష ప్రవీణ్‌కుమార్, పూజిత మోహన్‌రెడ్డి, సాయి సుశాంత్, కృష్ణ, ప్రిన్సిపాల్ వి.వెంకటరమణ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థుల అకుంఠిత దీక్ష, ఉపాధ్యాయుల కృషికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. అనంతరం విద్యార్థులను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు.

న్యూరిషి విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

'దక్ష' విద్యార్థుల విజయదుందుభి

విద్యార్థులను అభినందిస్తున్న దక్ష పాఠశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 : ఎస్సెస్సీ ఫలితాల్లో దక్ష విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం ఫలితాల వివరాలను పాఠశాల డైరెక్టర్ రంగం ఆంజనేయులు తెలిపారు. రిదా 581 మార్కులు, అషీనా 576, ఆర్.వర్షిత్ 563 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రారంభం నుంచి ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలను సాధిస్తూ విజయమార్గంలో పయనిస్తుందన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరుణశ్రీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచవటి విద్యార్థుల 'ప్రభంజనం'

ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం అనితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో పంచవటి విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ టి.అనితారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అని తెలెడ్డి మాట్లాడుతూ జి.ప్రణవి 590 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని తెలిపారు. అమోఘ జోషి 588, ఇస్రత్ తాజ్ 587, ధనుష్‌తేజ 586, సాయిశ్రీ 584, అయేష సిద్ధిక 584, జాగృతి 584, శ్రీనిధి 583, వసంత్ గౌడ్ 583, అఖిల 583, అజయ్ 583, అశ్లేషయాదవ్ 582, శ్రీనిధి 582, రితేశ్‌రెడ్డి 581, పార్థసారథి 581, తరుణ్‌కుమార్ 581, సాహితీ 581, సృజన 580 మార్కులు సాధించారని వెల్లడించారు. అలాగే 46మంది విద్యార్థులు 570లకు పైగా మార్కులు సాధించారని, 560పైగా మార్కులు 78మంది, 550పైగా 107మంది, 540పైగా 136 మంది, 530పైగా 158 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. స్కూల్ స్థాయి నుంచే జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో 100లోపు ర్యాంకుల సాధనే లక్ష్యంగా సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పంచవటి విద్యాలయ చైర్మన్ టి.శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

అపెక్స్ విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 : ఎస్సెస్సీ ఫలితాల్లో అపెక్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల అపెక్స్ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు. కొల్లి అక్షిత 568 మార్కులతో మొదటి స్థానం సాధించారు. ద్వితీయ స్థానంలో యం.జశ్వంత్ యాదవ్ 566 మార్కులు, తృతీయ స్థానంలో సమీర తబస్సుమ్ 555 మార్కులు సాధించారు. పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కె.శివ జ్యోతి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

568 / 600
KOLLI AKSHITHA
H.No: 2525101612

556 / 600
M. JASHWANTH YADAV
H.No: 2525102358

555 / 600
SAMEERA TABASSUM
H.No: 2525103143